



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం

సోమవారం 03, నవంబర్ 2025


# కోదండ రామాలయంలో

2 లో..

# ఏకాదశి ఉత్సవాలు క్షీరాబ్ది ద్వాదశి పూజలు

## అత్యంత భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించిన భక్తులు




**వైరా సూర్య మేజర్ న్యూస్:** కార్తీక మాసం 12 రోజున శివునికి ప్రీతిపాత్రమైన కార్తీక మాసం ఏకాదశి ఉత్సవాలు శ్రీ కోదండ రామస్వామి దేవాలయం శ్రీ రాజరాజేశ్వరి దేవాలయం పాత శివాలయంలో 'శ్రీ షిరిడి సాయిబాబా మందిరం వైరాలో అత్యంత ఘనంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. తెల్లవారుజామునుండే భక్తులు చేరుకొని శివునికి అభిషేకాలు జరిపారు. శివునికి పంచామృత అభిషేకాలు విశేష పూజలు మహాన్యాస పూర్వక ఏకాదశి రుద్రాభిషేకాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. శివనామ సంకీర్తన ఏకహాం నిర్వహించారు. శ్రీ కోదండరామ స్వామి దేవాలయంలో కార్తీక శుద్ధ ఏకాదశి శనివారం రోజున ఏకాదశి పూజలు క్షీరాబ్ది ద్వాదశి ఆదివారం విష్ణుమూర్తికి ప్రీతికరమైన పవిత్ర పుణ్య దినములు' సందర్భంగా ఆలయంలో విశేషంగా సాలగ్రామ అభిషేక సహిత సాలగ్రామ దానాలు విశేష పుణ్యప్రద దీపదానములు' ఉదయం 9 గంటల నుంచి అగమశాస్త్ర మంత్రం అనుసారం నిర్వహించారు.

## విజిలెన్స్ అవగాహన వారోత్సవాలు

### సర్దార్ వల్లభాయ్ పటేల్ జన్మదినం సందర్భంగా విద్యుత్ శాఖ మరియు సిబ్బందితో ప్రతిజ్ఞ కార్యక్రమం




2 లో..

**ఖమ్మం సూర్య ప్రతినిధి**

గౌరవ సర్దార్ వల్లబాయి పటేల్ జన్మదినం సందర్భంగా సెంట్రల్ విజిలెన్సు కమిషన్ వారు 27.11.2025 నుండి 02.12.2025 వరకు విజిలెన్స్ అవగాహన వారోత్సవాలు జరపవలసిందిగా నిర్ణయించి నందున , సెంట్రల్ విజిలెన్సు కమిషన్ మరియు పై అధికారుల ఆదేశానుసారం ఖమ్మం మరియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలకు సంబంధించిన విద్యుత్ శాఖ లో అవినీతి కి సంబంధించి మరియు వినియోగదారులకు సక్రమంగా సరైన సమయం లో పని చేయుట గురుంచి విద్యుత్ శాఖ అధికారులు మరియు సిబ్బంది తో ప్రతిజ్ఞ చేయించటం జరిగినది. అదే విధంగా లంచాలు ఇవ్వకూడదు అని వినియోగదారులకు మరియు ప్రజలకు సభలు, సమావేశాలు నిర్వహించి అవగాహన కల్పించడమైనది. అధికారులు ఎవరైనా వినియోగదారులను లంచాలు అడిగినట్లయితే సంబంధిత పై అధికారులకు తెలియజేయవలసినదిగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది.

## సామినేని రామారావు మృతిపై న్యాయమైన విచారణ జరగాలి

- విచారణపై రాజకీయ వత్తిళ్లు సరికాదు.
- 4, 5 తేదీల్లో జిల్లా వ్యాప్తంగా నిరసన ప్రదర్శనలు.
- సీపీఐ (ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్, నున్నా నాగేశ్వరరావు

2 లో..



**ఖమ్మం సూర్య టౌన్ న్యూస్:** సిపిఎం సీనియర్ నాయకులు సామినేని రామారావు మృతి పైన న్యాయమైన విచారణ జిల్లా పోలీసు యంత్రాంగం చేపట్టాలని సీపీఐ (ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్, నున్నా నాగేశ్వరరావులు డిమాండ్ చేశారు. ఆదివారం నాడు సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యురాలు మాచర్ల భారతీ అధ్యక్షతన స్థానిక సుందరయ్య భవనం నందు జరిగిన సిపిఎం జిల్లా కమిటీ సమావేశంలో పోతినేని సుదర్శన్, నున్నా నాగేశ్వరరావు లు మాట్లాడుతూ

## యార్డుకు ధాన్యం తోలేదెట్లా?

- నీరు,బురదమయంగా గంగాదేవిపాడు సొసైటీ యార్డ్
- ఎమ్మెల్యే ప్రశ్నిస్తుందని సొసైటీ బిల్డింగులో ప్రారంభోత్సవ కార్యక్రమం
- తమ కష్టాన్ని అవహేళన చేస్తున్నారంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్న రైతన్నలు
- వాళ్ల చావు వాళ్ళే చస్తారు అన్నట్లు వ్యవహరిస్తున్న సొసైటీ పాలకవర్గం



2 లో..

**తల్లాడ సూర్య మేజర్ న్యూస్:**-ఐదు గ్రామపంచాయతీలు,8 గ్రాములు,సుమారు 3,700 కు పైగా రైతన్నల సభ్యత్వం,12 కోట్ల రూపాయల టర్నోవర్,60 లక్షలకు పైగా లాభాల బాటలో నడుస్తూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఎఫ్.పి.ఓ కి అర్హత సాధించిన సొసైటీ అది.గతంలో జిల్లాకి డి.సి.ఎం.ఎస్ చైర్మన్ నీ అందించిన చరిత్ర గంగాదేవి పాడుది.అటువంటి ఘన చరిత్ర కలిగిన గంగాదేవి పాడు సొసైటీ లో ప్రతి ఏడాది సుమారు రెండు లక్షల క్వింటాల వరకు ధాన్యం కొనుగోలు చేస్తూ ఉంటారు.ఈ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సొసైటీ చైర్మన్ ఆదివారం స్థానిక ఎమ్మెల్యే మట్టా రాగమయి చేతుల మీద అట్టహాసంగా ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు.

## మణుగూరు ఘటన ద్వారా కాంగ్రెస్ నీచ సంస్కృతిని 20 ఏళ్ళు వెనక్కి తీసుకువెళ్లింది

-దాడి చేసిన కాంగ్రెస్ గుండాలపై చర్యలు తీసుకోవాలి

-జూబ్లీహిల్స్ ఎన్నికల్లో టిఆర్ఎస్ భారీ మెజారిటీతో గెలుస్తుంది

-తెలంగాణ భవన్లో విలేకరుల సమావేశంలో ఎంపీ వద్దిరాజు, ఎమ్మెల్సీ తాత మధు

2 లో..



# మణుగూరు ఘటన ద్వారా కాంగ్రెస్ నీచ సంస్కృతిని 20 ఏళ్ళు వెనక్కి తీసుకువెళ్లింది




**ఖమ్మం (సూర్య బ్యూరో):** మణుగూరులో టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంపై కాంగ్రెస్ గుండాలు దాడి చేయడం సరి అయింది కాదని ఎంపీ వద్దిరాజు రవిచంద్ర ఎమ్మెల్సీ తాత మధు ఖండించారు. హైదరాబాదులోని తెలంగాణ భవన్ లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రేగా కాంతారావు ప్రయివేటు ప్రాపర్టీని కొనుగోలు చేసి,అందులోనే నివాసం ఉంటూ, సగభాగాన్ని పార్టీ ఆఫీసుగా మార్చుకున్నారని, కొంతమంది కాంగ్రెస్ గూండాలు మణుగూరు బీఆర్ఎస్ ఆఫీసుపై దాడికి తెగబడి ఫర్నీచర్ ను తగులబెట్టారు,మా కార్యకర్తలను విచక్షణారహితంగా కొట్టారని దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్టు పేర్కొన్నారు.నిన్న సర్వే రిపోర్టులతో కాంగ్రెస్ పార్టీలో అసహనం పెరిగిందనీ బీఆర్ఎస్ గద్దెపై కాంగ్రెస్ జెండాను పెట్టారని ఇది సరైనది కాదన్నారు.మనం తెలంగాణలో ఉన్నామా లేక వేరే దేశంలో ఉన్నామా...?అని ప్రశ్నించారు. కాంగ్రెస్ కార్యకర్తలు బీఆర్ఎస్ ఆఫీసుపై దాడి చేస్తుంటే పోలీసులు ఏం చేస్తున్నారనీ,బీఆర్ఎస్ కార్యకర్తలపై కాంగ్రెస్ వాళ్లు దాడి చేశారని, సీఎం రేవంత్ రెడ్డి హోంమంత్రిగా కూడా ఫెయిల్యూర్ అయ్యారనీ విమర్శించారు.సిరిసిల్లలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్ క్యాంపు ఆఫీసుపై,సిద్దిపేటలో హరీష్ రావు క్యాంపు ఆఫీసుపై, భువనగిరిలో పార్టీ కార్యాలయంపై దాడులు చేశారన్నారు.గాంధీ భవన్ సంస్కృతిని తెలంగాణ మొత్తం చూపెడుతున్నారనీ ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఉన్న ముగ్గురు మంత్రులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు నేర్పుతున్నది ఇదేనా?అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ కార్యాలయంపై దాడి చేసిన వారిపై డీజీపీ శివధర్ రెడ్డి వెంటనే చర్యలు తీసుకోవాలనీ డిమాండ్ చేశారు.శాంతియుతంగా ఉన్న ఖమ్మం జిల్లాలో అలజడి సృష్టిస్తున్నారనీ, భువనగిరి బీఆర్ఎస్ ఆఫీసును ధ్వంసం చేశారన్నారు. సీపీఎం రాష్ట్ర నాయకుడు రామారావు హత్యకు కాంగ్రెస్ నేతలే కారణమంటూ బలంగా వాదనలు వినిపిస్తున్నందున జూబ్లీహిల్స్ లో మద్దతు విషయంలో సీపీఎం పునరాలోచన చేసుకోవాలన్నారు.జూబ్లీహిల్స్ ఎన్నికల్లో అన్ని పార్టీలు ఏకమైనా కూడా బీఆర్ఎస్ భారీ మెజారిటీతో గెలుస్తుంది, కేసీఆర్ కు బహుమతిగా ఇస్తాం అని అన్నారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు ప్రశ్నిస్తున్నందుకు బీఆర్ఎస్ కార్యాలయంపై దాడులు చేశారనీ ఫర్నిచర్ ను బజారులో తగలపెడుతుంటే పోలీసులు ఏం చేస్తున్నారనీ ప్రశ్నించారు. సీపీఎం రాష్ట్ర నాయకులు సామినేని రామారావును గూండాలు హత్య చేశారనీ, సిరిసిల్ల,సిద్దిపేట క్యాంపు కార్యాలయాలపై,భువనగిరి బిఆర్ఎస్ జిల్లా కార్యాలయంపై దాడులు చేశారనీ,బీఆర్ఎస్ ఉద్యమ పార్టీ అని మీ ఉడత ఊపులకు భయపడం అని అన్నారు.రేగా కాంతారావు మణుగూరు బిఆర్ఎస్ ఆఫీసును హరికృష్ణ అనే వ్యక్తి దగ్గర కొనుక్కున్నారనీ, 2009 లో ఎమ్మెల్యే అయిన తర్వాత రేగా కాంతారావు స్వంత డబ్బుతో ఆఫీసును ఏర్పాటు చేశారన్నారు.గతంలో పశ్చిమ బెంగాల్ లో సీపీఎం ఆఫీసులను కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ధ్వంసం చేశారనీ,ఇప్పుడు తెలంగాణలో బిఆర్ఎస్ కార్యాలయాలపై కాంగ్రెస్ గూండాలు దాడులు చేస్తున్నారనీ డి.ఎం.ఎఫ్.టి నిధులు ఏమయ్యాయని అడిగినందుకురేగా కాంతారావును టార్గెట్ చేసి ఆఫీసుపై దాడి చేశారనీ పేర్కొన్నారు. పార్టీ కార్యాలయంపై దాడులు చేస్తే బీఆర్ఎస్ కార్యకర్తలు భయపడతారా?అని ప్రశ్నించారు.బిఆర్ఎస్ పార్టీని ఏ విధంగా రక్షించుకోవాలో కార్యకర్తలకు తెలుసునని,బిఆర్ఎస్ కార్యాలయాలు, నాయకులపై దాడులు చేసిన వారిని ఉపేక్షించబోమని, అధికారంలోకి వచ్చాక వడ్డీతో సహా చెల్లిస్తామని తెలిపారు. దాడి చేసిన కాంగ్రెస్ గూండాలపై చర్యలు తీసుకోవాలనీ,మణుగూరు బీఆర్ఎస్ కార్యాలయం ప్రయివేటు ప్రాపర్టీ అని డాక్యుమెంట్లు తీసుకుని రావడానికి,చర్చకు సిద్ధంగా ఉన్నారా?అని సవాల్ విసిరారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ ఉమ్మడి ఖమ్మం జిల్లా నేతలు దిండిగాల రాజేందర్ ,బెల్లం వేణు,ఎం.రాజాగౌడ్,మల్లెల రవిచంద్రలు తదితరులు పాల్గొన్నారు

## కోదండ రామాలయంలో ఏకాదశి ఉత్సవాలు క్షీరాబ్ది ద్వాదశి పూజలు

భక్తులు ఆవు పాలు కొబ్బరికాయ దీపారాధన స్వయంపాక ద్రవ్యము అందజేసి సాలగ్రామఅభిషేకం జరిపించుకొని శ్రీ మహావిష్ణు కృపాసిద్ధి పొంది దన్యతను పొందారు. ఆలయ అర్చకులు సతీష్ కుమార్ ఆచార్యులు తులసి వివాహం శుద్ధ ఏకాదశి క్షీరాబ్ధి ద్వాదశి విశిష్టతను వివరించారు. క్షీరాబ్ది ద్వాదశి పూజను తులసి మొక్క దగ్గర ఆరుబయట మేడపైన ఎక్కడి వీలైతే అక్కడ చేసుకోవచ్చు అని' ఈ సంవత్సరం నవంబర్ రెండో తారీకు ఆదివారం నుండి కార్తీక శుక్ల ద్వాదశి ఉదయం 7:30 గంటలకు ప్రారంభమై' నవంబరు 3 ఉదయం 5.7 గంటల వరకు కొనసాగుతుందని ఆచార్యులు తెలిపారు. తులసి వివాహం దీనికి ఒక రోజు ముందు విష్ణుమూర్తి యోగ నిద్ర నుండి మేల్కొని శుభకార్యాలు ప్రారంభిస్తాడని' ఈ రోజున తులసీమాత మరియు విష్ణు (సాలిగ్రామ రూపం) వివాహం చాలా శుభ్రమైనదిగా ఈరోజున తులసి వివాహం ఇంటికి సంతోషం అదృష్టం మరియు సమృద్ధిని తెస్తుందని' ఈ వివాహం లక్ష్మీదేవి మరియు విష్ణుమూర్తి కలయికగా సంపూర్ణ ఆచారాలతో చేస్తే ఇంట్లో సంపద మరియు వైవాహిక సంతోషం పెరుగుతుందని' ఆయన తెలిపారు.

## రిటైర్మెంట్ బెనిఫిట్స్ వెంటనే చెల్లించాలి-టీఎస్ యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పారుపల్లి డిమాండ్







ఎర్రుపాలెం,సూర్య మేజర్ న్యూస్:– మండల పరిధిలో తక్కెళ్ళపాడు మండల పరిషత్ ఉన్నత పాఠశాలలో నందు ఉపాధ్యాయుడుగా పనిచేసిన నీలం అజయ్ కుమార్ పదవీ విరమణ సందర్భంగా ఆదివారం యుటిఎఫ్ నాయకుల ఆధ్వర్యంలో ఘన సన్మాన కార్యక్రమం ఎర్రుపాలెం లోని శుభమస్తు ఫంక్షన్ హాల్ నందు నిర్వహించారు. టీఎస్‌యుటిఎఫ్ మండల అధ్యక్షులు అనుమోలు కోటేశ్వరరావు అధ్యక్షత జరిగిన కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పారుపల్లి నాగేశ్వరరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా పారుపల్లి నాగేశ్వరరావు మాట్లాడుతూ రిటైర్ అయిన ఉపాధ్యాయుల ఫెన్షనరీ బెనిఫిట్స్ వెంటనే చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.నీలం అజయ్ కుమార్ 37 సంవత్సరాలు ఉపాధ్యాయ వృత్తి ధర్మాన్ని కచ్చితంగా పాటించిన సత్యనిష్ఠ ఉపాధ్యాయుడు అని అన్నారు.సమయపాలన, సౌమ్యత,శ్రద్ధతో పనిచేసి విద్యార్థుల్లో శ్రమ, క్రమశిక్షణ,విలువల పట్ల అవగాహన పెంచారని తెలిపారు.ఆయన బోధనలో రూపుదిద్దుకున్న వందలాది మంది విద్యార్థులు సమాజంలో వివిధ రంగాల్లో ప్రతిష్ఠాత్మక స్థానాల్లో ఉన్నారని ప్రశంసించారు.అలాగే యుటిఎఫ్ కార్యకలాపాల్లో నీలం అజయ్ కుమార్ పాత్ర విశేషమని పేర్కొంటూ సంఘానికి అంకితభావంతో సేవలందించి, ఉపాధ్యాయ హక్కుల పరిరక్షణకు ఎల్లప్పుడూ ముందున్నారని అన్నారు. ప్రభుత్వం వెంటనే ఆయనకు రావలసిన రిటైర్మెంట్ బెనిఫిట్స్‌ను తక్షణం విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. రాజకీయ పార్టీల నాయకులు,ఉపాధ్యాయ సంఘం నాయకులు, ఉపాధ్యాయులు,మాజీ విద్యార్థులు,యుటిఎఫ్ నాయకులు అజయ్ కుమార్ ని ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ ఐలూరి వెంకటేశ్వర రెడ్డి, మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు, మధిర మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చావా.రామకృష్ణ, సిపిఎం పార్టీ జిల్లా నాయకులు దివ్వెల.వీరయ్య, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వేమిరెడ్డి.సుధాకర్ రెడ్డి, నాయకులు పంబి.సాంబశివరావు, కంచర్ల వెంకట వెంకట నరసయ్య, షేక్ ఇస్మాయిల్, అనుమోలు.వెంకటకృష్ణారావు, నీలం రవికుమార్,శ్రీనివాస రెడ్డి ,ఉపాధ్యాయ సంఘ నాయకులు నంద్రు. వెంకటేశ్వరరావు, వల్లంకొండ రాంబాబు, నాగూర్ వలి, రామకృష్ణ, శివపార్వతి,కావ్య, ఫాతిమా,సైదారావు, యామిని,నాగమల్లేశ్వరి, రత్నకుమారి కాజా,భరత్, నాగేశ్వర రావు,రవి కుమార్,కంచర్ల శ్రీనివాసరావు, మదన్ మోహన్ రెడ్డి,గురునాథ్ రెడ్డి,నాగరాజు, వీరయ్య, సాంబశివరావు, సాంబయ్య,మీరఖాన్, లక్ష్మణరావు, రాజారావు,అజయ్ కుమార్ బంధుమిత్రులు, విశ్రాంతి ఉపాధ్యాయులు, సాంబయ్య, మీరా ఖాన్, లక్ష్మణరావు, వివిధ పార్టీలకు చెందిన నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## యార్డుకు ధాన్యం తోలేదేట్లా?

ఇంతవరకు అంతా బాగానే ఉన్నా ఆ సొసైటీ పరిధిలోని రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యం ఆరబెట్టుకోవటానికి ఏర్పాటు చేసిన యార్డు మాత్రం నీరు,బురదతో కనీసం చెప్పులు వేసుకుని నడవడానికి కూడా అవకాశం లేకుండా ఉంది.ఇప్పుడే ఎలా ఉంది అంటే చిన్నపాటి వర్షం వచ్చిన రైతుల పరిస్థితి అగమ్య గోచరం.సొసైటీ పాలకవర్గం ఏర్పాటుచేసిన యార్డ్ చుట్టూ ఒక్క వరద కాలువ తీసుకుంటే సమీసీపోయే సమస్యను సైతం పాలకవర్గం తమకేమీ పట్టింది, రైతులు వాళ్ల చావు వాళ్లే చస్తారు,ఏ పార్టీ అధికారంలో ఉన్న అందరి నాయకుల సపోర్ట్ తనకు ఉంటే చాలు,అంతకంటే ఎక్కువ ఏమీ కావాలి అని ఆలోచించారో ఏమో కానీ,రైతుల సమస్యలను సైతం పక్కనపెట్టి ఆర్భాటంగా ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించి,రైతుల సమస్యలన్నీ తానే మోస్తున్నట్టు ఊకదంపుడు ఉపన్యాసాలు ఇచ్చారు.స్థానిక రైతులు,ఎమ్మెల్యే దృష్టికి యార్డ్ లో ఎదుర్కొంటున్న సమస్యలను తీసుకువెళ్తారు అనుకున్నారో ఏమోగానీ,యార్డుకు శాసనసభ్యురాలు రాకుండానే 40 కేజీల ధాన్యం బస్తాన్ని సొసైటీ బిల్డింగ్ వద్దకే తెప్పించి ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.అదే ధాన్యం కొనుగోలు కేంద్ర ప్రారంభోత్సవ కార్యక్రమం యార్డులో నిర్వహించినట్లయితే సొసైటీ పాలకులు ఏర్పాటు చేసిన యార్డ్ పరిస్థితిని ఎమ్మెల్యే రాఘమయి చూడడమే కాకుండా,రైతుల కోసం ఏమేమి సౌకర్యాలు ఏర్పాటు చేశారో,వర్షం వస్తే ధాన్యం తడవకుండా తీసుకున్న జాగ్రత్తలు గురించి ప్రశ్నిస్తారని ముందుగానే పసిగట్టిన సొసైటీ చైర్మన్ శాసనసభ్యురాలినీ పక్కదోవ పట్టించాడని రైతులు తమ గోడును విన్నవించుకున్నారు.

### యార్డ్ చుట్టూ కాలువ తీయించండి: పి.వీరస్వామి



మిట్టపల్లి,నూతనకల్ సరిహద్దు ప్రాంతంలో ఏర్పాటుచేసిన యార్డ్ పక్కన ఉన్న డొంకను కొందరు ఆక్రమించుకోవడంతో నీరు నిలువ ఉందని,ప్రారంభోత్సవానికి వారం ముందే పాలకవర్గం మండల రెవెన్యూ అధికారులతో మాట్లాడి, వారి సహకారంతో నిలువ ఉన్న నీరు పోవడానికి కాలువ తీస్తే ధాన్యం ఆరబెట్టుకోవడానికి వీలుండేదని,సమస్యలకు పరిష్కార మార్గం చూడకుండానే ప్రారంభోత్సవం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు.

### చినుకు పడితే చిత్తడే:-జీ. వెంకటేశ్వరరావు



ఇటీవల కురిసిన వర్షాలతో యార్డ్ మొత్తం నీరు,బురదతో నిండి ఉందని,మరోవైపు పంట కోతకొచ్చిందని ఇటువంటి సమయంలో ధాన్యం సొసైటీ యార్డ్ కి తోలినప్పుడు చిన్నచినుకుపడ్డ కష్టమంతా నీలపాలవుతుందని,సొసైటీ పాలకవర్గం యార్డ్ సరిహద్దు ప్రాంతంలో ఉన్న రైతులతో మాట్లాడి వరద కాలువ తీయించి సమస్యను పరిష్కరించాలన్నారు.

## సామినేని రామారావు మృతిపై న్యాయమైన విచారణ జరగాలి

పాతర్లపాడు గ్రామంలో సిపిఎం ఎదుగుదలను చూసి ఓర్వలేక, సర్పంచ్ ఎన్నికలు సమీపిస్తున్న వేళ ఆ గ్రామంలో సీపీఐ (ఎం) విజయం సాధించకూడదు అని రాజకీయంగా దుర్బుద్ధితో హత్యకు పాల్పడ్డారని అన్నారు. పచ్చని పల్లెలో సుపారి ఇచ్చి మర్డర్లు చేయించే సంస్కృతికి నాంది పలకడం సిగ్గుచేటు అన్నారు. ఇట్లాంటి సంస్కతి పైన జిల్లాలోని ప్రజలు ఇప్పటికే చర్చించుకుంటున్నారని, ఇలాంటి చర్యలకు పూనుకుంటున్న వారికి, ప్రోత్సహిస్తున్న వారికి తగిన బుద్ధి చెప్పాలని వారు అన్నారు. పాతర్లపాడులో కాంగ్రెస్ గూండాలు రామారావుపై దాడి చేసి, కత్తితో పొడవడంతో అక్కడికక్కడే ఆయన మృతి చెందారు. సామినేని హత్యకు బాధ్యులైన వారిని పట్టుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని, హేయమైన ఈ నేరానికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు చేపట్టి తగు న్యాయం జరిగేలా చూడాలని డిమాండ్ చేసింది. జిల్లా పోలీస్ యంత్రాంగం నిష్పక్షపాతంగా విచారణ చేపట్టాలని కోరారు. సామినేని రామారావు హత్య కేసులో రాజకీయ ఒత్తిడిలు సరికాదన్నారు. జిల్లా పోలీస్ యంత్రాంగం రాజకీయ ఒత్తిడిలకు లోన్ అవుతున్నట్టుగా అనిపిస్తుందని తెలిపారు. పోలీసులు బాధిత కుటుంబాన్ని విచారిస్తున్న తీరు చూస్తుంటే కేసును పక్కదారి పట్టించేందుకు కుట్రలు జరుగుతున్నాయనే అనుమానాలు వస్తున్నాయన్నారు. విచారణ పేరుతో బాధిత కుటుంబంపై పోలీసులు అనుసరిస్తున్న తీరు సరికాదన్నారు. హత్య చేసిన వారిపై కాకుండా బాధిత కుటుంబంపై విచారణ చేపట్టడం సిగ్గుచేటు అన్నారు. ఇప్పటివరకు ఫిర్యాదు మోపబడిన వారిని అరెస్టు చేయకపోవడం, సరైన విచారణ చేయకపోవడం సిగ్గుచేటు అన్నారు. ఈ హత్యను ప్రజాస్వామ్య వాదులంతా ముక్తకంఠంతో ఖండిరచాలని కోరారు. ఈ చర్యలకు వ్యతిరేకంగా సామినేనిని హతమార్చిన వారిని కఠినంగా శిక్షించాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో 4, 5 తేదీల్లో పెద్ద ఎత్తున జిల్లా వ్యాప్తంగా అన్ని మండల కేంద్రాల్లో పార్టీ శ్రేణులు నిరసన ప్రదర్శనలు చేపట్టాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు బండి రమేష్, కళ్యాణ వెంకటేశ్వరరావు, వై విక్రమ్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాదినేని రమేష్, బొంతు రాంబాబు, భూక్య వీరభద్రం, బండి పద్మ తదితరులు పాల్గొన్నారు. సిపిఎం కార్యదర్శ వర్గంలోకి ఇద్దరికి చోటు :సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులుగా ఉన్న యర్రా శ్రీకాంత్ మరణంతో ఖాళీ అయిన స్థానాన్ని మధిర డివిజన్ సిపిఎం కార్యదర్శి మడుపల్లి గోపాలరావు, మెరుగు సత్యనారాయణలతో భర్తీ చేశారు. వీరిరువురిని ఆదివారం జరిగిన సిపిఎం జిల్లా కమిటీ సమావేశంలో జిల్లా కార్యదర్శి వర్గానికి ఎన్నిక చేశారు.

# మున్నూరు కాపు వనసమారాధన







ఖమ్మం టౌన్ సూర్య న్యూస్

తోట గణేష్-తోట సుజలారాణి మరియు వారి కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా మున్నూరు కాపు వన భోజనాలు మరియు స్వర్గీయ వంగవీటి మోహన రంగ విగ్రహ ఆవిష్కరణ జరిగింది.. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ శాసన సభ్యులు వంగవీటి రాధాకృష్ణ హాజరయ్యారు.. ప్రత్యేక అతిధులుగా స్థానిక శాసన సభ్యులు మట్టా రాగమయు మాజీ శాసన సభ్యులుసండ్ర వెంకట వీరయ్య మున్నూరు కాపు పటేల్స్ రాష్ట్ర అధ్యక్షులుకొండా దేవయ్య పటేల్ హాజరయ్యారు.. అనంతరం జరిగిన సభలో మున్నూరు కాపు రాష్ట్ర-జిల్లా మరియు సత్తుపల్లి నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేసారు..మున్నూరు కాపు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ శెట్టి రంగారావు, పసుపులేటి దేవేందర్, కనిశెట్టి నర్సయ్య, పారా నాగేశ్వరరావు, పగడాల మంజుల, గ్రంథాలయ సంస్థ భద్రాద్రి కొత్తగూడెం అధ్యక్షులు పసుపులేటి వీరబాబు, గోవింద్ శ్రీనివాసరావు, తోట గణేష్ దంపతులు , యాసా యుగంధర్,సి హెచ్ విప్లవ్ కుమార్, బి శ్రావ్య మరియు మున్నూరు కాపు లెజెండ్ లీడర్స్, సత్తుపల్లి పుర ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు..

# వైరా మున్సిపాలిటీలో అభివృద్ధి పనులు ప్రారంభించాలి

-మంజూరైన నిధులు సక్రమంగా ఖర్చు చేయాలి
-అన్ని వార్డులో సైడ్ డ్రైనేజ్ నిర్మించాలి
-సిపిఐ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం



వైరా సూర్య ఆర్సి సూర్య న్యూస్ : సిపిఐ(ఎం) పోరాట ఫలితంగా వైరా మున్సిపాలిటీ అభివృద్ధికి మంజూరైన 15 కోట్ల రూపాయల నిధులతో అభివృద్ధి పనులను ప్రభుత్వం, అధికారులు వెంటనే ప్రారంభించాలని, మంజూరైన నిధులను సక్రమంగా వినియోగించాలని సిపిఐ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం ప్రభుత్వాన్ని కోరారు. సిపిఐ(ఎం) సుందరయ్య నగర్ శాఖ - 2 సమావేశం మాడపాటి మల్లికార్జునరావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో భూక్యా వీరభద్రం మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డుల్లో సైడ్ డ్రైనేజ్ వ్యవస్థను పూర్తిగా నిర్మించాలని ఆయన డిమాండ్ చేశారు. వర్షం పడ్డప్పుడల్లా మురుగు నీరు నిలువ ఉండటం వలన అధిక దోమలు వృద్ధి చెంది ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారని అన్నారు. నిలిచిపోయిన మురుగు నీటిని మున్సిపాలిటీ అధికారులు తక్షణమే తొలగించాలని, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. స్థానికంగా ప్రజలు ఎదుర్కొంటున్న పలు రకాల సమస్యలపై సిపిఎం ఆధ్వర్యంలో అనేక ఆందోళన పోరాటాలు చేయాలని సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. ఈ సమావేశంలో శాఖా కార్యదర్శి, పట్టణ నాయకులు గుడిమెట్ల మోహన్ రావు, మాడపాటి వెంకటేశ్వరరావు, సామినేని నరసింహారావు, భూక్యా విజయ, మాడపాటి సుజాత, మోదుగు నాగరాణి తదితరులు పాల్గొన్నారు.

## మణుగూరు బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంపై దాడిని ఖండించిన లులకావత్ గిరిబాబు




వైరా సూర్య ఆర్ ప్రజల పక్షాన ప్రశ్నిస్తే దాడి చేస్తారా, ఈ దాడి ఓ పిరికిపంద చర్యఅనిమండిపడ్డారు. పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు కాంగ్రెస్ గుండాలతో బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం పై దాడి చేశారని, పోలీసులు మాత్రం ప్రేక్షక పాత్ర పోషించాలని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ చెప్పుకుంటున్న ఇందిరమ్మ రాజ్యం అంటే ఇదేనా అని ప్రశ్నించారు.లా అండ్ ఆర్డర్ అదుపుతప్పడానికి సీఎం రేవంత్ రెడ్డి కారణమని విమర్శించారు.రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏ విధంగా వ్యవహరిస్తున్నారో అదేవిధంగా ఆ పార్టీ నేతలు, కార్యకర్తలు వ్యవహరిస్తారు. గత బీఆర్ఎస్ పాలనలో ఎన్నడూ ఇలాంటి దాడులు జరగడంలేదని గుర్తుచేసారు.!బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంపై దాడి చేసిన వారిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ

రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా జగన్



**నేలకొండపల్లి సూర్య మేయర్ న్యూస్**

తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గా నేలకొండపల్లి మండలం లోని ఆరెగూడెం గ్రామానికి చెందిన వడ్డె జగన్మోహన్రావు ను నియమించారు.ఈమేరకు ఆదివారం రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మల ప్రపుల్లా రామిరెడ్డి నియామకపు పత్రాన్ని అందించారు.ఈ సందర్భంగా ఆయన తన పై నమ్మకంతో జేఏసీ లో చోటు కల్పించిన కమిటి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.తెలంగాణ ఉద్యమకారుల సమస్యల సాధన లో శక్తి వంచన లేకుండా పని చేసేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. గ్రామ స్థాయిలో ఉద్యమం ను బలోపేతం చేస్తానని అన్నారు.అదే విధంగా జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో జేఏసీ కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ కు మద్దతు ఇచ్చినందున్న ప్రచారం చేయనున్నట్టు తెలిపారు.ఈ కార్యక్రమంలో జేఏసి జిల్లా ప్రతినిధులు మాదాసు శ్రీనివాసరావు,వడ్డే పోయిన బాబు,మేకల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి బ్యాడ్మింటన్ పోటీలకు మద్దులపల్లి విద్యార్థిని చరితశ్రీ ఎంపిక



**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :**ఖమ్మం రూరల్ ఖమ్మం నగరంలోని సర్దార్ పటేల్ స్టేడియంలో ఆదివారం జరిగిన స్కూల్ గేమ్స్ ఆఫ్ ఫెడరేషన్ ఆటల పోటీల్లో మండలంలోని మద్దులపల్లి గ్రామానికి చెందిన మాదరబోయిన చరితశ్రీ బ్యాడ్మింటన్ పోటీల్లో రాష్ట్ర స్థాయికి ఎంపికైంది.చరితశ్రీ ఖమ్మం నగరంలోని శ్రీ చైతన్య పాఠశాలలో ఎనిమిదవ తరగతి చదువుతుంది.అండర్-14 బ్యాడ్మింటన్ పోటీల్లో చరితశ్రీ రాష్ట్ర స్థాయికి ఎంపిక కావడం ఇది మూడోసారి.ఈ సందర్భంగా చరితశ్రీ ని పాఠశాల ఉపాధ్యాయులు,మిత్రులు,బంధువులు అభినందించారు.

## సిలివేరు నాగరాజుకు ఆర్థిక సహాయం

**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్:**



ఈనెల 8న గోవాలో జరుగునున్న నేషనల్ యూత్ గేమ్స్ ఛాంపియన్ షిప్ కు ఎంపికైన ఖోఖో ఆటగాడు నాగరాజు కు శ్రీ దక్ష ప్రజాపతి సొసైటీ శాలివాహన వెల్ఫేర్ ట్రస్ట్ తరఫున ఆర్థిక సహాయం అందించడమైనది ఖమ్మం జిల్లా వైరా మండలం గొల్లెన పాడు గ్రామానికి చెందిన సిలువేరు నాగరాజుకు తండ్రి లేకపోవటం బాధాకరం కాగా విషయం తెలుసుకున్న శ్రీ దక్ష ప్రజాపతి టీం ఆర్థిక సహాయాన్ని అందించి ఖోఖో ఆటలో గెలిచి రావాలని ప్రోత్సహించడమైనది. ఈ కార్యక్రమంలో శ్రీశ్రీశ్రీ దక్ష ప్రజాపతి శాలివాహన సొసైటీ జిల్లా అధ్యక్షులు తిగుళ్ళ వెంకటరమణ గౌరవ అధ్యక్షులు కానుగుల రాధాకృష్ణ వెల్ఫేర్ ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి మొగిలిచర్ల వెంకటేష్ సొసైటీ ట్రెజరర్ కొలిచేలం చిరంజీవి యూత్ విభాగం పొరళ్ళ కృష్ణ తో పాటుగా సిలువేరు శ్రీను గాజులపరపు శ్రీను సిలివేరు సైదులు సిలువేరు శ్రీనివాసరావు గాజులపరపు ఉపేందర్ రావు సిలువేరు నరసింహారావు సిలివేరు సతీష్ సిలువేరు నాగేశ్వరరావు గాజులపరపు రామకోటి గాజులపరపు నాగేశ్వరరావు పాల్గొని తండ్రి లేని నాగరాజు ను ప్రోత్సహించిన వారిని అభినందించారు.

## బిజెపి టూ టౌన్ కార్యనిర్వాహక ప్రధాన కార్యదర్శిగా జ్యోతుల యుగంధర్ నాయుడు



**ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్):**

భారతీయ జనతా పార్టీ ఖమ్మం టూ టౌన్ కార్యనిర్వాహక ప్రధాన కార్యదర్శిగా జ్యోతుల యుగేందర్ నాయుడు ను నియమించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,బిజెపి సిద్ధాంతం, ఆదర్శాలకు అంకితమై నీతి, నిజాయితీ, నిబద్ధత, చిత్తశుద్ధి, క్రమశిక్షణతో వ్యవహరిస్తూ సహచర కార్యకర్తలు, పార్టీ కమిటీలతో కలిసి అన్ని కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటానని, ఖమ్మం టూ టౌన్ లో ప్రజా సమస్యలు గుర్తించి ఉద్యమాలు చేపడుతానని, పార్టీని సంస్థాగతంగా పటిష్టపరిచి అన్ని వర్గాలలో మరింత విస్తరించడానికి కృషి చేస్తానని, నాపై నమ్మకంతో ఈ బాధ్యత ఇచ్చిన ఖమ్మం అధ్యక్షులు ధనియకుల వెంకటనారాయణ గకి, ఖమ్మం జిల్లా బిజెపి అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు,సీనియర్ నాయకులు గెంటేల విద్యాసాగర్ ఒక్కలంక సుబ్రహ్మణ్యం ,మేకల నాగేందర్ ,, జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లగట్టు ప్రవీణ్ , ఖమ్మం టూ టౌన్ నాయకులకి,, ఖమ్మం జిల్లా తెలంగాణ రాష్ట్ర బిజెపి నాయకులందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

# మంత్రుల మధ్య సమన్వయం లేదు

**రైతులను పట్టించుకోని రేవంత్ సర్కార్**
**బీజెపి జిల్లా అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావు**





**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

రాష్ట్రంలో అసమర్థత ప్రభుత్వం పాలన సాగిస్తుందని బీజెపి జిల్లా అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావు పేర్కొన్నారు. మండలం లోని రాజారాంపేట,బైరవునిపల్లి తదితర గ్రామాలలో తుపాన్ కు దెబ్బతిన్న పంటలను ఆదివారం పరిశీలించారు .రైతులను సాగు వివరాలు... .పెట్టుబడులు... నష్టం తదితర వివరాలు అడిగి తెలుసుకున్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద రైతుల ఇబ్బందులను, తెలుసుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ...తుపాన్ కారణంగా దెబ్బతిన్న పంటలను పట్టించుకోవాలని డిమాండ్ చేశారు.రాష్ట్రంలో మంత్రుల మధ్య సమన్వయం లేదని అన్నారు.దీని వలన పాలన అస్తవ్యస్తంగా మారిందని అన్నారు.సీఎం రేవంత్ రెడ్డికి పాకిస్తాన్ దేశంపై ఉన్న ప్రేమ రైతుల పట్ల లేదన్నారు.దెబ్బతిన్న పంటలను అధికారులు క్షేత్రస్థాయిలోకి రాకుండా కాకి లెక్కలు నష్టం అంచినా వేస్తున్నారని మండిపడ్డారు. పెద్ద ఎత్తున నష్టం జరిగితే కేవలం అన్ని పంటలు కలిపి 62 వేల ఎకరాలు మాత్రమే నష్టం జరిగిందని అధికారులు నివేదికలు తయారు చేయడం సరికాదని అన్నారు. జిల్లాలో దాదాపు 90 వేల ఎకరాల్లో నష్టం వాటిల్లినట్లు పేర్కొన్నారు.భీమా అమలు చేయకపోవడం వలన రైతులకు తీరని నష్టం జరుగుతుందని అన్నారు. రైతులకు ఇచ్చిన ఏ ఒక్క హామీ కూడా అమలు చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వ పెద్దలకు కమిషన్ పై ఉన్న ప్రేమ రైతులు పై చూపటం లేదని అన్నారు.ఎకరానికి 25 వేల వరకు నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఓటు బ్యాంకు రాజకీయాలను ప్రజలు గమనిస్తున్నారని అన్నారు.తడిసిన ధాన్యమును ఎలాంటి కొర్రీలు లేకుండా కొనుగోలు చేయాలని కోరారు.కేంద్రం కొనుగోలు చేయాలని చెబుతున్న రాష్ట్రం కొనుగోలు చేయలేని స్థితిలో ఉందని ఆరోపించారు.రైతులకు ఇవ్వాల్సిన బోనస్ వెంటనే అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు రవి రాథోడ్, సుబ్బారావు,బిజెపి మండల అధ్యక్షుడు పాగర్తి సుధాకర్,కళ్యాణం నాగేశ్వరరావు,మల్లెల గోవిందరావు,బాజా రామకృష్ణ,కందరబోయిన వెంకటరమణ,సయ్యద్ మోహినిద్దీన్ ఖందరబోయిన గోపి,కొండ హర్షవర్ధన్,తంగేళ్ల సతీష్, బానోతు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు వ్యాపార రంగాలలో అభివృద్ధి చెందాలి

**సత్తుపల్లి శాసనసభ్యులు మట్టా రాగమయి దయానంద్**



**తల్లాడ సూర్య మేజర్ న్యూస్:**–రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మహిళా శక్తి కార్యక్రమంలో మహిళలకు సుస్థిర ఆదాయం రావాలి అంటే వ్యాపార ఆదాయ అభివృద్ధి రంగాలలో రాణించాలని,అన్ని రంగాల్లో ముందుకు రావాలని,దానికి ఏకైక మార్గం వ్యాపారం మాత్రమే అని సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యురాలు మట్టా రాగమయి దయానంద్ అన్నారు.ఆదివారం మండల పరిధిలోని నూతనకల్లు గ్రామంలో ఏర్పాటు చేసిన ఖరీఫ్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలకు రాష్ట్ర ప్రభుత్వం సుస్థిర స్థానాన్ని కల్పించుతుందని,మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా మహిళలు వ్యాపారం చేసుకుని లాభాలు బాటలో పయనించి అభివృద్ధి చెందాలనే ఆకాంక్షతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంకల్పించినారని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో భాగంగా మహిళలకు రాష్ట్రవ్యాప్తంగా ఎక్కువ కొనుగోలు కేంద్రాలను కేటాయించినట్లు వారు తెలియజేశారు.రైతులు ఈ సీజన్లో మహిళలు ఏర్పాటు చేసిన దాన్యం కొనుగోలు సెంటర్ ను ఉపయోగించుకొని ధాన్యం తీసుకురావడంలో ఎలాంటి జాప్యం లేకుండా నాణ్యమైన ధాన్యాన్ని రాళ్లు,మట్టి గడ్డలు,పుల్లలు లాంటి వ్యర్థాలను తొలగించిన తర్వాత తేమశాతాన్ని సక్రమంగా చూసుకొని స్థానిక ఏఈఓ ద్వారా టోకెన్ తీసుకొని కొనుగోలు సెంటర్లలో అమ్ముకోవాలని సూచించారు.రైతులకు గోన సంచులు ఇచ్చే విషయంలో సెంటర్ నిర్వాహకులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని రైతులకు ఇబ్బంది జరగకుండా సివిల్ సప్లై వారి నుండి ఎక్కువ గన్ని బ్యాగులను తెప్పించుకొని రైతులకు అందుబాటులో ఉంచాలని సూచించారు.అలాగే మండల అధికారులందరూ సమన్వయం చేసుకొని ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేసి రాష్ట్ర ప్రభుత్వానికి మంచి పేరు తేవాలని కోరారు.అనంతరం రంగం బంజర గ్రామంలో ఏర్పాటు చేసిన మహిళా సమాఖ్య ఖరీఫ్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని స్థానిక కమిటీ సభ్యులు ప్రారంభోత్సవం చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో వైరా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గోళ్ళ గంగరాజు,వైస్ చైర్మన్ కాప సుధాకర్ ,ప్రభాకర్,దేవరపల్లి శ్రీనివాస,లచ్చి రెడ్డి,రవికుమార్ స్వామి మరియు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖల అధ్యక్షులు,మండల నాయకులు,రైతులు,మండల అధికారులు పాల్గొన్నారు.

# మధిర లో ఘనంగా డాక్టర్ వాసిరెడ్డి 85వ జన్మదిన వేడుకలు



**మధిర, సూర్య మేజర్ న్యూస్:**

సీనియర్ వైద్యులు తెలుగుదేశం పార్టీ ఖమ్మం పార్లమెంటరీ కన్వీనర్ డా. వాసిరెడ్డి రామనాథం 85వ జన్మదిన వేడుకలు ఆదివారం స్థానిక టిడిపి కార్యాలయంలో పట్టణ టిడిపి అధ్యక్షులు మల్లాది హనుమంతరావు అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డా. రామనాథం మాట్లాడుతూ ఒకవైపు వైద్య వృత్తి కొనసాగిస్తూనే, అంకితభావంతో ఈరోజు వరకు పార్టీలో పనిచేస్తున్నానని, ఎన్ని ఒడిదుడుకులు, ప్రలోభాలు వచ్చినా టిడిపి జెండా వదలిపెట్టలేదని, కార్యకర్తలు, నాయకుల కృషి అండదండలతో యిది సాధ్యమైందని తెలిపారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ మెజార్టీ సీట్లు గెలుస్తుందని ధీమా వ్యక్తంచేశారు . ఈ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న టిడిపి నాయకులు డాక్టర్ వాసిరెడ్డి గురించి మాట్లాడుతూ తాను నమ్మిన సిద్ధాంతం మేరకు టిడిపి పార్టీ వ్యవస్థాపకులు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు పార్టీ స్థాపించిన నాటినుండి నేటి వరకు తెలుగుదేశం పార్టీలోనే కొనసాగుతూ పదవులు వచ్చినా రాకపోయినా పార్టీకి పార్టీ శ్రేణులకు సేవలు అందిస్తున్నారని ఇలాంటి నాయకులు చాలా అరుదుగా ఉంటారని వారు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకున్నారు. అనంతరం అతిథులందరు మల్లాది హనుమంతరావు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విందులో పాల్గొన్నారు.ఈ జన్మదిన వేడుకలలో ఐటిడిపి రాష్ట్ర మాజీ కార్యదర్శి వేమూరి సునీల్, రూరల్ అధ్యక్షుడు మార్నీడి పుల్లారావు, బోనకల్, ఎర్రుపాలెం, వైరా అధ్యక్షులు దోమందుల సామేలు, రావుట్ల సత్యనారాయణ, సురేంద్ర, జిల్లా నాయకుడు వంగాల రామకోటి, పట్టణ కార్యదర్శి చట్టు వెంకటేశ్వర్లు, మాజీ కౌన్సిలర్ వంకాయలపాటి వెంకట నాగేశ్వరరావు, పట్టణ మాజీ కార్యదర్శి చెరుకూరి కృష్ణారావు, బోనకల్ కార్యదర్శి మరీదు బకరయ్య, మైనేని రవి సీనియర్ నాయకులు చావా శివాజీ, జంగా గురువులు, చెన్నం స్వామి, భాగం రమేష్, కోనేరు రాణి, మేడేపల్లి రాణి, జయరాజు నాయకులు మేడా వెంకటేశ్వరరావు, అనుమోలు సతీష్, ఈదర వెంకటేశ్వరరావు, యడవల్లి నాగభూషణం, నాగులంచ శ్రీనివాసరావు, పాశం రామనాథం, మన్నేపల్లి రత్నకుమారి, కేశవపట్నం రామయ్య, దేవభక్తుని వెంకట్, చావా రాము, తిరుపతి కృష్ణమూర్తి, వీరవల్లి కోటేశ్వరరావు, పాశం వెంకటేశ్వర్లు, బనమ్ సాహెబ్, వట్టికొండ రామ్మోహన్, వాసిరెడ్డి ఈశ్వర్, జమ్ముల కోటేశ్వరరావు, వాసిరెడ్డి ప్రకాశరావు, వేల్పుల కొండ, నిర్మల, వినుకొండ కృష్ణమూర్తి, మైనీడి జగన్మోహన్, వాసిరెడ్డి నాగేశ్వరరావు, పోతినేని కోటేశ్వరరావు,సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో విద్యార్థి మృతి



కల్లూరు సూర్య న్యూస్ నవంబరు 2 : మండల పరిధి చిన్నకోరుకొండి గ్రామానికి చెందిన కామా శరత్ బాబు నాగమణి దంపతులకు జన్మించిన ఇద్దరు కుమారుల్లో పెద్ద కుమారుడు నరేష్ (20) చిన్న కుమారుడు అయినటువంటి ప్రవీణ్ (18) మధిరలో గల నాగేంద్ర ఐటిఐ కాలేజీలో రెండవ సంవత్సరం విద్యను అభ్యసిస్తూ ఉన్నాడు ఇంతలోనే గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాదులో గల ఓ ప్రైవేటు హాస్పిటల్లో తుది శ్వాస విడిచారు విషయం తెలుసుకున్న గ్రామ సి ఈ అండ్ బిల్డింగ్ డిపార్ట్మెంట్ విశ్రాంతి ఉద్యోగి గుజ్జు చిన్నపుల్లాదాసు , రిటైర్డ్ ఎస్సై విశ్రాంతి ఉద్యోగి గుజ్జు పెద్ద పుల్లాదాసు ప్రవీణ్ భౌతిక కాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు అనంతరం ప్రవీణ్ కుటుంబ సభ్యులను ఓదార్చి వారికి మనోధైర్యాన్ని కల్పించారు నివాళులర్పించిన వారిలో చింతమాల ప్రసాదు చింతమాల పుల్లయ్య గ్రామ యూత్ పిల్లలు ఉన్నారు అనంతరం చిన్న పుల్లాదాసు మాట్లాడుతూ ప్రవీణ్ మృతి కుటుంబానికే కాకుండా గ్రామానికి కూడా తీరని లోటు అని ఇటువంటి లోటు ఎవరూ తీర్చలేనిది అని ఆయన తన ఆవేదాన్ని వ్యక్తం చేశారు ప్రవీణ్ మృతి పట్ల గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయిఈ కార్యక్రమంలో చిన్న పుల్లా దాసు బ్రదర్స్ చింతమాల ప్రసాదు చింతమాల పుల్లయ్య యూత్ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## పేద కళాకారుడికి నిత్యావసర సరుకులు పంపిణీ



**వైరా సూర్య ఆర్సి మేజర్ న్యూస్:**–

వైరా మండలం పాలడుగు గ్రామానికి చెందిన ప్రజా కళాకారులు మోదుగు గోవిందరావు కు ఈ మధ్యకాలంలో వైరా వైష్ణవి వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో చేతులు కాళ్లకు తీవ్రమైన దెబ్బలు తగిలాయి , పేద కళాకారుడికి బోడెపూడి విజ్ఞాన కేంద్రం వారి సహకారంతో సిపిఎం ఆధ్వర్యంలో 25 కేజీల బియ్యంతో పాటు నిత్యవసర సరుకులు సిపిఎం వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం అందించారు. కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి బాణాల శ్రీనివాసరావు, డివిజన్ కమిటీ సభ్యులు తోట నాగేశ్వరావు, తూము సుధాకర్, మండల నాయకులు బాజోజి రమణ, కొంగర సుధాకర్, షేక్ నాగుల్ పాషా, రుద్రాక్షమాల నరసింహ చారి, సిపిఎం పాలడుగు గ్రామ కార్యదర్శి మజీద్ బి, షేక్ రెహానా,యన్, శంకరయ్య,షేక్ మౌలాలి తదితరులు పాల్గొన్నారు

## ఆటపాటలతో వన భోజనాల సందడి

### గిరిజనుల అంతా సహపంక్తి భోజనాలు

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

మండలం లోని వివిధ గ్రామాలలో ఆదివారం వనభోజనాల సందడి నెలకొంది.మండలం లోని మంగాపురం,చిన్నతండా లో గిరిజనులు వనాలకు వెళ్లి ఆటా,పాటలతో సందడి చేశారు.గిరిజనుల అంతా సహపంక్తి భోజనాలు చేశారు.ప్రజలు, జీవాలు మంచిగా ఉండాలని...పాడి పంటలు బాగుండాలని...ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చెరువుమాధారం మత్స్యపారిశ్రామిక సహకార సంఘం ఉపాధ్యాక్షుడు ధీరావత్ రాధాకృష్ణమూర్తి,సోసైటీ చైర్మన్ బాలాజీ,మాజీ సర్పంచ్ భూక్యా సుధాకర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సీత్యానాయక్,గొబ్రియా నాయక్,ఆశోక్ణి,వసంత్ కుమార్,లక్ష్మణుడు తదితరులు పాల్గొన్నారు.



# వాసవి భవన్లో ప్రాంతీయ సదస్సులు నిర్వహణ

**ముఖ్య అతిథులుగా పాల్గొన్న కార్పొరేట్ అడ్మినిస్ట్రేటివ్ వైస్ ప్రెసిడెంట్ తోట శ్యాంప్రసాద్**





**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

మండల కేంద్రంలోని వాసవి భవన్లో కొత్త రమేష్ శారద దేవి,తెల్లాకుల అశోక్ జయశ్రీ ప్రాంతీయ సదస్సులు నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా కార్పొరేట్ అడ్మినిస్ట్రేటివ్ వైస్ ప్రెసిడెంట్ తోట శ్యాంప్రసాద్,ఇంటర్నేషనల్ అడిషనల్ ట్రెజరర్ యర్రం సుజాత,ఇంటర్నేషనల్ డైరెక్టర్ గుమ్మడవెల్లి శ్రీనివాసులు పాల్గొన్నారు.సదస్సు పరిశీలకులుగా ధార నరసింహారావు,దారా మల్లికార్జున రావులు వ్యవహరించారు కొత్త రమేష్ శారదా దేవి సభాధ్యక్షులుగా వారి రీజియన్ లో ఉన్నటువంటి కపుల్స్ నాయకనగూడెం, పాలేరు,కూసుమంచి,20 20 నెలకొండపల్లి,కపుల్స్ నేలకొండపల్లి,శ్రీ కన్యకా పరమేశ్వరి రాజేశ్వరపురం సంవత్సరకాలంలో చేసినటువంటి కార్యక్రమాలను బ్యానర్ ప్రజెంటేషన్ రూపంలో క్లబ్ అధ్యక్షులు కార్యదర్శులు కోశాధికారులు మరియు మెంబర్స్ అందజేశారు.శ్రీ కన్యకా పరమేశ్వరి అధ్యక్షురాలు కొత్త శారదా దేవికి శ్రీవాసా లక్ష్మీ వైభవ్ సూపర్ బెస్ట్ అవార్డ్స్ అందజేశారు.జోన్ చైర్మన్ అత్తులూరి నాగలక్ష్మి కి సూపర్ బెస్ట్ అవార్డు అందజేశారు.మిగతా వారికి బెస్ట్ క్లబ్ అవార్డ్స్ అందజేశారు.తెల్లాకుల జయశ్రీ అశోక్ ప్రాంతీయ సదస్సులో వాసవి క్లబ్ గ్రేటర్ నెలకొండపల్లి,20 23 నేలకొండపల్లి,వనిత భక్త రామదాసు నేలకొండపల్లి, పరిత ముదిగొండ,వాసవి క్లబ్ ముదిగొండ.ఐదు క్లబ్స్ అధ్యక్షులు కార్యదర్శులు కోశాధికారులు ఈ సంవత్సర కాలంలో చేసినటువంటి కార్యక్రమాలను బ్యానర్ ప్రజెంటేషన్ రూపంలో అందజేశారు.వాసవి క్లబ్ గ్రేటర్ నేలకొండపల్లి అధ్యక్షులు డాక్టర్ నాగబండి శ్రీనివాసరావు, వాసవి క్లబ్ 20 23 అధ్యక్షులు బోనగిరి రామ శేషయ్యలకు తరుణ్ గౌతమ్ సూపర్ బెస్ట్ అవార్డులు అందజేశారు. వలకా భక్త రామదాసు అధ్యక్షురాలు కొత్త నవ్యకు బెస్ట్ ప్రెసిడెంట్ అవార్డు మిగతా వారికి జనరల్ ప్రాంతీయ సదస్సు అవార్డులు అందజేశారు. దోసపాటి ఉషారాణి కి తరుణ్ గౌతమ్ సూపర్ బెస్ట్ జోన్ చైర్ పర్సన్అవార్డు అందజేశారు.ఈ కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించిన సభాధ్యక్షులను ఇంటర్నేషనల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ రేగూరి హనుమంతరావు,జిల్లా గవర్నర్ కొత్త వెంకటేశ్వరావు అభినందనలు తెలియజేశారు.అవార్డ్స్ గ్రైతలకు శుభాకాంక్షలు తెలియజేశారు.నెక్స్ట్ ఇయర్ పర్మినెంట్ ప్రాజెక్టులు చేయాలని సూచించారు.

# విద్య, ఉపాధ్యాయ సమస్యల పట్ల స్పందించాలి

- నూతన పిఆర్సి రిపోర్టును వెంటనే ప్రకటించాలి - యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు షేక్ రంజాన్
- టీఎస్ యుటిఎఫ్ సింగరేణి మండల నూతన కమిటీ ఎన్నిక





**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి నవంబర్ 2) రాష్ట్ర ప్రభుత్వం విద్య ఉపాధ్యాయ సమస్యల పట్ల తక్షణమే స్పందించాలని టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు షేక్ రంజాన్ డిమాండ్ చేశారు ఆదివారం సింగరేణి మండల యూటీఎఫ్ మహాసభ 12వ మహాసభ ఖమ్మం లో జరిగింది.ఈ మహాసభకు ముఖ్య అతిథిగా హాజరైన షేక్ రంజాన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ ,ఉపాధ్యాయులకు సంబంధించిన పిఆర్సీ కమిటీ వేసిందని, ఆ రిపోర్టును వెంటనే ప్రకటించి అమలు చేయాలన్నారు. ఉద్యోగ ఉపాధ్యాయ సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వం ఊరించటం తప్ప చేతలలో చూపడం లేదన్నారు. పెండింగ్ లో ఉన్న ఐదు విడతల కరువు భత్యం(డిఏ) ఉందని దానిని ప్రకటించకుండా తాత్సర్యం చేస్తున్నారన్నారు. దీర్ఘకాలికంగా పెండింగులో ఉన్న పదవీ విరమణ పొందిన ఉద్యోగుల పెన్షనరీ బెనిఫిట్స్ బిల్లులు, ఉద్యోగ,ఉపాధ్యాయుల పెండింగ్ జిపిఎఫ్ లోన్స్, పార్ట్ ఫైనల్స్,బిల్లులు, టీఎస్జిఎల్ఐ,సరెండర్ బిల్లులు ,మెడికల్ బిల్లులను వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. పర్యవేక్షణాధికారి పోస్టులైన డీఈవో, డిప్యూటీ డిఇఓ ,ఎంఈఓ పోస్టులను వెంటనే మంజూరు చేసి ఖాళీలను భర్తీచేయాలని కోరారు. ఈ కార్యక్రమం లో ఏప్.ఎఫ్. డబ్ల్యూ ప్రధాన కార్యదర్శి జీవీ నాగమల్లేశ్వరరావు మాట్లాడుతూ యూటీఎఫ్ ప్రారంభించిన ఏప్.ఎఫ్. డబ్ల్యూ కుటుంబ సంక్షేమ పథకం ద్వారా మృతిచెందిన 48 మంది కుటుంబాలకు రూ. 6 లక్షలు చొప్పున రూ. 3 కోట్ల ఇచ్చి యూటీఎఫ్ సామాజిక బాధ్యత లో భాగం అయిందన్నారు. ఈ మహాసభ లో సంఘం జిల్లా కార్యదర్శులు బానోత్ రాందాస్, ధర్మసోత్ నాగేశ్వరావు, ఆడిట్ కమిటీ కన్వీనర్ సుధాకర్,వట్టికొండ శ్రీనివాసరావు,సీనియర్ నాయకులు బండి కృష్ణా రావు,ఎం.నరసింహారావు టీ. శేషయ్య,బీ.శంకర్, భీమా,బహదూర్ లాల్, ఎం. బాలు,తులసిదాస్, రమాదేవి, శ్రీలత, హబీబాబేగం సోఫియా బేగం, రజలీ పాషా, బాలస్వామి, చిన్నారాములు, కృష్ణ పాల్గొన్నారు.

**యుటిఎఫ్ మండల కమిటీ ఎన్నిక**

సింగరేణి మండల యూటీఎఫ్ నూతన కమిటీని మండల మహాసభలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులు కేవీ కృష్ణా రావు, ప్రధాన కార్యదర్శిగా బానోత్ మంగీలాల్, ఉపాధ్యక్షులుగా ఆర్. నాగలక్ష్మి, బీ.సూర్య, కోశాధికారి ఎటుకూరి నాగేశ్వరరావు,ఆడిటర్ దార రాంబాబు, ఏప్.ఎఫ్.డబ్ల్యూ మండల కన్వీనర్ గా మద్దినేని నాగేశ్వరరావు, కార్యదర్శులుగా పీ. రామారావు,ఎన్. శివకోటి,జీ. సంతులాల్,ఏ. సుజాత,కృషజ్యోతి, కే. నరేంద్ర, ఎస్.పవన్ కళ్యాణ్,బీ. బాలకృష్ణ, డీ. కిరణ్,అకడమీక్ కమిటీ కన్వీనర్ గా డీ. ఈర్య, మాహిళ కన్వీనర్ బీ. సునీత, క్రీడా కన్వీనర్ శ్రీరాములు, సాంస్కృతిక కమిటీ కన్వీనర్ మత్తోజ్ సోమయ్య చారి, సోషల్ మీడియా కన్వీనర్ గా బానోత్ మురళీ లతో పాటు కాంప్లెక్స్ లకు కన్వీనర్, కో కన్వీనర్ లను ఎన్నుకున్నారు.

# తెలుగు ఫోరం ఆధ్వర్యంలో విద్యాసదస్సు

**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**

ఖమ్మం జిల్లా తెలుగు ఫోరం ఆధ్వర్యంలో ఖమ్మంలోని రిక్కాబజార్ హైస్కూల్లో ఆదివారం సాయంత్రం విద్యాసదస్సు నిర్వహించారు. ఫోరం అధ్యక్షులు వై.దేవయ్య అధ్యక్షతన జరిగిన సదస్సులో తొర్రూరు డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ బి.రాములు పద్య బోధన సులభంగా చేయడం ఎలా అనే అంశంపై ప్రసంగించారు. తరగతి గదికి వెళ్లే ముందే మనం చెప్పబోయే అంశంలోని అంతర్లీనతను అర్థం చేసుకుని బోధించాలని కొన్ని పద్యాలతో సోదాహరణంగా వివరించారు. ప్రముఖ విద్యావేత్త ఐవి రమణారావు 'తరగతి గదిలో మారుతున్న ధోరణులు– సాంకేతికత వినియోగం, ఉపాధ్యాయుడు ఏం చేయాలన్న అంశాలు సంపూర్తిగా వివరించారు. తెలుగు ఫోరం ఆవశ్యకత, పని విధానం ఎలా ఉండాలో కె.వెంకటయ్య, పి.సీతారామరావు, కొల్లు వెంకటేశ్వర్లు వివరించారు. ప్రధాన కార్యదర్శి జిడిఎస్వి రమణ తెలుగు ఫోరం కార్యకలాపాలను వివరించారు. అనంతరం ప్రధానోపాధ్యాయులుగా పదోన్నతి పొందిన భాషా పండితులు ఎస్కె సోందు, వి.ఝాన్సీరాణి, జానకిరాములును సన్మానించారు. ఈ కార్యక్రమంలో టి.రామానుజ చార్యులు వి.పురుషోత్తమరావు, మనోరమ, జి.వెంకటేశ్వర్లు, ఎస్కె పాషా, షఫీ, సుజాత తదితరులు పాల్గొన్నారు.



# బిడ్డలను ప్రజాసేవకు అంకితమిచ్చిన తల్లి జమిలి ఆదర్శవంతురాలు

**జమిలి కుటుంబాన్ని పరామర్శించిన ఏఐఏడబ్ల్యూయు నేత.. వెంకట్**



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి నవంబర్ 2)బిడ్డలను ప్రజా సేవకు అంకితమిచ్చిన మూడ్ జమిలి ఆదర్శవంతురాలని భారత వ్యవసాయ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి బి.వెంకట్ అన్నారు.ఇటీవల తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మూడ్ శోభన్ తల్లి జమిలి అనారోగ్యంతో మృతి చెందారు. జమిలి కుటుంబాన్ని ప్రజా సంఘాల నేతలు ఆదివారం పరామర్శించారు.జమిలి చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బి వెంకట్ మాట్లాడుతూ.. వ్యవసాయ కూలీ జీవనాధారంగా ఉంటూనే పిల్లలను ప్రజాసేవకు అంకితం చేయడం ఎంతో ఉన్నతమైనది అని అన్నారు.పెద్ద కుమారుడు మూడ్ శోభన్ విద్యార్థి ఉద్యమం నుండి తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర నాయకుడిగా ఎదిగాడన్నారు.తల్లి జమిలి ఆమె కుటుంబం ఇచ్చిన తోడ్పాటుతోనే శోభన్ రాష్ట్ర రైతు సంఘ బాధ్యతల లో ఉన్నారని తెలిపారు.జమిలి లాంటి తల్లుల తోడ్పాటును ప్రజలు స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని కోరారు. భూస్వాములకు వ్యతిరేకంగా పోరాడిన చరిత్ర గల ఉసిరికాయలపల్లి చైతన్యవంతమైనదని, ఆ వారసత్వమే ఎర్ర జెండా అనేక విజయాలు సాధించడానికి కారణమైందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మూడ్ శోభన్, భద్రాద్రి కొత్తగూడెం వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి రేపాకుల శ్రీనివాస్, జాస్తి రమేష్, సిఐటియు జిల్లా నాయకులు కే నరేంద్ర, జమిలి కుటుంబ సభ్యులు కుమారులు కోడళ్ళు పాల్గొన్నారు.

# 1లక్ష 30 వేల రూపాయల స్కాలర్షిప్పులను పేద పద్మశాలి విద్యార్థులకు మరియు వికలాంగులకు పంపిణీ

**ఖమ్మం టౌన్ సూర్య న్యూస్**



పద్మశాలి ఉద్యోగుల ఆత్మీయ సమావేశం 14వ వార్షికోత్సవం సందర్భంగా డిఆర్సిసి భవనం నందు ఘనంగా నిర్వహించారు . ఈ సందర్భంగా పద్మశాలి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు రచ్చ శ్రీనివాస్ మాట్లాడుతూ గత 14 సంవత్సరాలుగా ప్రతి సంవత్సరం లక్ష రూపాయల స్కాలర్షిప్లను పేద పద్మశాలి పిల్లలకు పంపిణీ చేస్తున్నామని అన్నారు . అలాగే ప్రతి సంవత్సరం పదవీ విరమణ మరియు పదోన్నతి పొందిన ఉద్యోగస్తులను సతి సమేతంగా సన్మానించుకోవడం జరుగుతుందన్నారు . ఈ సంవత్సరం వికలాంగులకు 30 వేల స్కాలర్షిప్ ను పంపిణీ చేశామని తెలియజేశారు . రాబోవు కాలంలో ఈ స్కాలర్షిప్ లను రెండు లక్షల వరకు పెంచుతామని హామీ ఇచ్చారు . సంఘం ప్రధాన కార్యదర్శి మొరం మధు కుమార్ కార్యక్రమాన్ని అన్ని రంగాల్లో విజయం సాధించేలా కృషి చేశారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం అధ్యక్షులు కమర్థపు మురళి , రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ జిల్లా లక్ష్మీనారాయణ పాల్గొన్నారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పద్మశాలీలు అనేక రంగాల్లో ముందంజలో ఉన్నారు కానీ రాజకీయంగా లేరని కావున పద్మశాలీలు రాజకీయంగా ఎదగాలని పేర్కొన్నారు . అనంతరం సుమారు 1లక్ష 30 వేల స్కాలర్షిప్పులను పేద పద్మశాలి విద్యార్థులకు మరియు వికలాంగులకు పంపిణీ చేశారు . ఈ కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు అంచ నాగరాజు , మోతుకూరు జానకి రాములు , ఉదారి గోపాల్ రావు , బండారు వెంకన్న , అప్పని భాస్కరరావు , నాగుల కృష్ణమూర్తి , రచ్చ రామారావు , పిల్లలమర్రి మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు .



